# ధర్మపథం

## మాయ - నర్తకి

భగవంతుడు నిర్గుణ స్వరూపుడు. అతడు మాయా విశిష్టుడై దుష్ట శిక్షణకు, శిష్ట రక్షణకూ ఎన్నో రూపాలు ధరిస్తాడు. అతని సగుణ రూపాలే అవతారాలుగా ప్రసిద్ధములై ఉన్నాయి. పరాత్పరుడు మాయ మూలంగా సగుణాన్ని స్వీకరించి వివిధ రూపాలలో అవతారాలెత్తుతున్నాడు.

వేషం ఒక్కటియై ఉన్నా, వేర్వేరు నాటకాలలో విభిన్నమైన వేషాలు ధరిస్తూ ఉంటాడు. ఇక సామాన్య మానవులు మాయకు లొంగడంలో వింత ఏమున్నది? మాయా మోహితులైన మానవులు అహంకార మమకారాలకు లొంగిపోతారు. ఎంత ప్రయత్నించినా మాయామోహం వ్యక్తిని విడిచి పెట్టదు. ఆర్తి స్థితిలో అల్పంగా కావచ్చును - అధికంగా కావచ్చును - ఏదో ఒక దుఃఖం మానవుని పీడిస్తూనే ఉంటుంది. మనస్సుకు ప్రశాంతి ఉండదు.

మనః ప్రశాంతికి మార్గం లేకపోలేదు. నిర్గుణ సగుణుడైన భగవంతుని అనుగ్రహం పొంది ముక్తి మార్గాన్ని అన్వేషించుటకు ధ్యానయోగమే ప్రధాన సాధనంగా ఉన్నది. ఆ రీతిగానే స్వరూప సహితుడైన భగవంతుని అనుగ్రహం పొందుటకు కీర్తనం అంటే పెక్కు విధాల స్తుతించడం సాధనం. భగవంతుడు వేర్వేరు రూపాలతో అవతారమెత్తినందున ఆ రూపాన్ని దర్శిస్తూ కీర్తించడం సాధ్యమవుతుంది.

భగవంతుడేదో ఒక రూపాన్ని గ్రహించి, అవతరించడానికి మాయనే సాధనమవుతుంది కదా! ఈ మాయయే నర్తకి రూపాన్ని ధరించి అనేకములైన నాటకాలను ఆడించి, మానవులను భ్రాంతులను చేస్తుంది. ఈ 'వేషాలు' నిజమైనవే అనే అభిప్రాయాన్ని కలిగిస్తుంది. ఈ మాయా దేవి అనుగ్రహాన్ని పొందడానికి కీర్తనమే తగిన సాధనం.

మాయ నర్తకి అనే నామాల్లోనే విశిష్టమైన అర్థం ఇమిడి ఉన్నది. 'మాయా' అనే పదంలోని అక్షరాలను ముందు వెనకలు చేసి 'యామా' అన్నట్లయితే ఎవరు తెలియో, ఆమెయే మాయ అనే అర్థం వస్తుంది. విశ్వమంతటినీ నడిపిస్తున్న తల్లి అమ్మ యామాయే అని దీనివల్ల తెలుస్తున్నది. ఈ రీతిగా 'నర్తకి' పదంలోని అక్షరాలను వెనుకనుంచి ముందుకు చదివితే 'కీర్తన' అవుతుంది. నర్తకి రూపంలో లోకాన్ని ఆటలాడిస్తున్న ఈ దేవి సాక్షాత్కారాన్ని, అనుగ్రహాన్ని పొందాలంటే అదే కీర్తనమే అందరికీ సర్వ శ్రేయస్కరమని తెలుస్తున్నది.

కలియుగ మానవులకు తెలిసిన ప్రదేశాలు ఈ— నిర్గుణ భగవత్స్వరూపానికి ధ్యానం అవసరమైనట్లు సగుణ స్వరూపానికి కీర్తనం అవసరమైనది.

బులుసు వేంకట రమణయ్య

---

## పులికూతురు

[18వ పేజీ తరువాయి]

ఆనంద్ మరింత కరిగిపోయాడు. పున్నయ్య "శభాష్! ఆనంద్! నువ్వింత ఉన్నత హృదయం కలవాడవని.. ఉత్తమ సంస్కారం ఉన్నవాడవని తెలియక మొదట్లో నిన్ను అందరి కుర్రాళ్ళ లాగే అనుకున్నాను. నా పొరపాటుకి నేను చింతిస్తున్నానిప్పుడు" అనుకున్నాడు.

లోపలినుంచి బయటికి దూకుడుగా వస్తున్న ఆనంద్ పున్నయ్యని చూసి ఉలిక్కిపడి. తేరుకుని "ఏమిటి సార్?" అన్నాడు తడబడుతూ. ఆ మాటలు విని తండ్రిరాకను గమనించిన సుందరి... తప్పుచేసిన దానిలా వణికిపోతూ లోపలికి పారిపోయింది.

"ఇక భయపడాల్సిన అవసరం ఏమీ లేదు ఆనంద్! నేనంతా విన్నాను. ఇవాల్టి నుంచీ నువ్వు నా సొంత మనిషివి! లోగడ నీపట్ల అలా ప్రవర్తించినందుకే నేనెంతో బాధపడుతున్నాను. పోతే నాదో చిన్న కోరిక" అన్నాడు పున్నయ్య ఆనంద్ భుజం తట్టి ప్రశంసిస్తూ.

"చెప్పండి సార్!" వినయంగా అన్నాడు ఆనంద్.

"నువ్వు మా ఇంటికి ఉదయం... సాయంత్రం... మధ్యాహ్నం ఎప్పుడు వీలుగా ఉంటే అప్పుడు వస్తుండు!"

"ఎందుకు సార్?" సందేహం వెలిబుచ్చాడు ఆనంద్.

"ఎందుకా? ఆ బుద్ధిలేనిదానికి గడ్డి పెట్టటానికి! నిజంగా తెలివి లేదుగా?" పున్నయ్యలోని పులికి భయమేసిందిప్పుడు.

"ఛ! అలా ఎందుకు జరుగుతోంది సార్? నేనులేనూ?"

"ఏమో . . ఆనంద్! దాన్ని కంట కనిపెట్టే బాధ్యత నీది"

"మీరింతగా చెప్పుతుంటే ఎలా కాదంటాను సార్?"

ఆనంద్ని లోపలికి తీసుకొచ్చి ఇద్దరూ కుర్చీలో కూర్చున్నాక ... కూతురి మీద కోపాన్ని బలవంతంగా దిగమింగుకుని "అమ్మాయీ సుందరీ!" అంటూ కేకేశాడు పున్నయ్య.

భయం భయంగానే వచ్చింది సుందరి - లోలోపల వణికి పోతూ.

"ఆ కూరల సంచీ ఇంట్లో పెట్టి... నాకూ ... ఆనంద్కి కాఫీ పట్రామ్మా" అన్నాడు పున్నయ్య [illegible] అతని ఆనంద్ అందరి పిలుపులతో కొండెక్కినంత సంతోషంగా ఉంది పున్నయ్యకి.

ఓ అయిదు నిముషాల్లో రెండు కాఫీ కప్పులతో వచ్చింది సుందరి. ఒకటి తండ్రికిచ్చింది. రెండో కప్పు అలాగే చేతో పట్టుకుని. ఆనంద్ తీసి నాని మరో మూలసాగింది. "ఆనంద్ కూడా పో! నీ లెక్కేమిటి?" అన్నట్టుగా పెట్టాడు ముఖం.

"సిగ్గు పడతావేమిటమ్మా? మన ఆనందేగా? తీసుకెళ్ళి అతనికివ్వు" నవ్వుతూ అన్నాడు పున్నయ్య.

అతనిలోని పులి సుతరామూ కనిపించలేదిసారి.

తప్పదని తెలుసుకుని. అయిష్టంగా కప్పు అతని చేతిలో పెట్టి విసవిసా నడిచి లోపలికి వెళ్ళిపోయింది సుందరి.

* * *

పున్నయ్య ప్రోత్సాహం ఇవ్వటంతో ఆనంద్ రాకపోకలు యధేచ్ఛగా సాగిపోతున్నాయి. తన కూతురికి అతను చేసే హితబోధలు అవసరమైతే కేకలేసి భయపెట్టడానికి చేసే ప్రయత్నాలు-పున్నయ్యకి బాగా నచ్చాయి.

"ఏమైనా దారిలో పడిందా సుందరి? ఇంకా ఆ వెధవ భావాలతోనే సతమతమవు

